**United International Journal of Multidisciplinary Research**
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

# "ర్యాలి ప్రసాద్ కవిత్వంలో జ్ఞాన సముపార్జన"

**- పి.ఎ.వి. సత్యనారాయణ**
(Affiliated Research Scholar-
Acharya Nagarjuna University-Guntur)

ఆధ్యాత్మిక అనుభూతి విషయంలో మౌనానికి అధిక ప్రాముఖ్యత ఉంది. బ్రహ్మ జ్ఞానం ప్రత్యక్షమైన అంశం కావడం వలన వ్యావహారిక పరిధుల్లో ఇమడదు గనుక అనిర్వచనీయమని బావించవచ్చు. ఆత్మకి, వాస్తవానికి మధ్య మాటలు పరదాల్లా పనిచేస్తాయి.

పూర్వం నుండి కొన్ని మౌలిక ప్రశ్నలు కవులను వేధిస్తున్నాయి. భగవంతుడు వున్నాడా ? మనిషి పుట్టక ముందు ఎక్కడ నుండి ఉండేవాడు, మరణించిన తర్వాత ఎక్కడకు వెళ్తాడు. వర్తమానంలోని బంధాలకు మూలమేది వంటి వాటికి గౌతమ బుద్ధుడు నిశ్శబ్దాన్నే సమాధానంగా ఇచ్చాడు.

బుద్ధుడు ప్రవచించిన సిద్ధాంతం ప్రకారం జ్ఞానం పెరిగే కొద్దీ మాటల సంఖ్య తగ్గిపోయి లేదా సరళీకరించబడి నిశ్శబ్దం మాత్రమే మిగులుతుంది.

జ్ఞానికి నిశ్శబ్దానికి చాలా దగ్గర సంబంధాన్ని అనేక జీవన మార్గాల్లో గమనించవచ్చు. సర్వ జ్ఞానాన్ని శబ్ద శాసనంతో బంధించడం వీళ్ళ ఆశయం. కొందరు నిశ్శబ్దంలో ప్రవేశించినా పాశ్చాత్య ప్రపంచం శబ్దమే సమస్త జ్ఞానాన్నీ శాసిస్తుందనే వారి అభిప్రాయం, శబ్ద భ్రమతో బింబాలను, ప్రతిబింబాలను గుర్తించలేక స్తబ్దంగా ఉండిపోయింది తత్వశాస్త్రం. దీనివల్ల గోడలకి గుమ్మాలకి బేదం తెలియకుండా పోయింది.

విట్ గెన్ స్టైన్ సందిగ్ధత నుంచి తత్వాన్ని తప్పించటానికి ప్రయత్నించాడు. కొన్ని విషయాల్లో తప్ప మిగతా వాటిల్లో భాషకి నిశ్శబ్దమే ఆధారమని విశదీకరించాడు.

ఆనుభవైక ప్రపంచంలో నిశ్శబ్దం విస్తరించి, భాష కుదించుకు పోతుంటే, కవిత్వంలో నిశ్శబ్దాన్ని తగ్గించే ప్రయత్నాలు పందొమ్మిదో శతాబ్దంలో మొదలయ్యాయి. William Blake, Nietzsche, Freud వంటి వారి రచనల్లో కవులకు గతంలో లేని మానసిక అగాధాలు, శక్తులూ గోచరించాయి. ఈ అనుభవాల్ని రాయడానికి పాత మాటలూ, పాత ఛందస్సూ పనికి రావని గ్రహించారు. సింబలిస్ట్ కవులైన Frederick Rimbaud, Steffen Mallarme వంటి వారు కొత్త పద్ధతిలో రాసేందుకు అనుకూలంగా భాషనూ, వ్యాకరణాన్ని తయారు

**United International Journal of Multidisciplinary Research**
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

చేసారు.అర్థాలతో ఏ మాత్రమూ అవసరం లేకుండా వట్టి శబ్దాల వల్లే కవిత్వనుభూతి కలిగించటానికి ఫ్రెంచి, జర్మన్ కవులు ప్రయత్నించారు. కానీ వీళ్ళ ప్రయత్నాలు సఫలం కాలేదు.

శబ్దాల్లోకి నిశ్శబ్దాన్ని ప్రవేశపెట్టడానికి కవిత్వం పదచిత్రాలను సాధనంగా ఉపయోగించుకుని, అమూర్త భావాల్లో మూర్త విషయాలతో ఇంద్రియాల్ని తాకి, అనుభూతుల్ని మేల్కొల్పే కవిత్వమే ర్యాలి ప్రసాద్ "ఒక రాస్తాను,పునాస నీడ, ఆల్ఫా ఒమేగా" వంటి కవితా సంపుటాలు. వీటినన్నిటిని మూడు భాగాలు విభజించిన కావ్యమనీ చెప్పవచ్చు.

ఈ మూడు కావ్యాల్లోనూ శీర్షికలు లేవు. అమూర్త భావాలను దృశ్య మానం చేయడమూ,అదే సమయంలో శబ్దమానం చేయడం కూడా గమనించవచ్చు.

తెలుగులో ఇలాంటి వాటిని కొందరు అనుభూతి వాదమని, ఆధునికాంతర కవిత్వమని అన్నారు. దీనిలో శబ్దం కంటే భావానికి అధిక ప్రాధాన్యత ఉంది.
**ఉదాహరణకు** రెండు కవితలు చూద్దాం.

1. చీకట్లోంచి తైలనునుపులా జారుతుంది కాలం... కలగన్న శూన్యం అన్నీ సర్దుకు వెంట వస్తుంది. ఖాళీలతో బరువెక్కిన జ్ఞాపకానికి శూన్య పోస్టర్లందించి కాస్త ఆవిరిని తాగుతున్నాను. శిథిల నావలో ప్రవాహం ప్రయాణపు దారి మళ్ళింది
2. కన్నీరు మరణించిన పచ్చని శబ్దంలో నిష్కాంతి వణుకుతుంది.

సూర్యుణ్ణి రాత్రి దాచేసింది. కాంతి విహీన క్షణాల్లో నీడలు నిద్రపోతున్నై.

కల కన్నీరై కళ్ళ నుండి గీరాలి కదా ! బుద్ధిగా... అల్లల్లేని కడలిలా కూర్చున్నపుడు అక్కడెవరూ లేరు. నేనూ... మృత్యువూ తప్ప, ఎరకాని గాలానికి ఎర్రగా వెలాడుతూ నేను ఒక చిర్నవ్వంటే దానం చేయ్యండి. మనసును కడుక్కోవాలి.

## పరిశీలన గ్రంధాలు:

కవిత్వంలో నిశ్శబ్దం వ్యాసం ఈ మాట వెబ్ మేగజైన్ పునాస నీడ - ర్యాలి ప్రసాద్.